Regd No H/NL 10 విడిప్రతి 50 పైసలు శుక్రవారం 23-1-76

**తోట అమ్మబడును**

నెల్లూరుజిల్లా, రాపూరుతాలూకా, కొల్లపు నాయుడు పల్లెలో షుమారు 15 ఎకరముల తోట, అందులో కొన్ని మంచి నిమ్మచెట్లు, 2 బావులు, 8 రెంటు మోటారు, పంపుసెట్టు వగైరాలు, మంచి నిమ్మచెట్లు వేయుటకు మంచిభూమి.

—వివరాలకు—

Advt. Box No. 216
Zamin Ryot - Nellore

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 4

అచ్చుపనులు అందంగా వుండాలంటే

**అలైడ్ ప్రింటర్సుకే** రాండి.

శిఖరంవారివీధి
నెల్లూరు
టెలిఫోన్ : 611.

# అసమ్మతివర్గానికి ఊపిరిపోసే ప్రయత్నం!

## సంజయ్‌గాంధీని ఆసరాచేసుకొని ధ్వజమెత్తుతారా?

ఉభయ శాసనసభలు వచ్చేవారంలో ప్రారంభమవుతాయి. కొత్త గవర్నరు ఉభయ సభల సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలో అర్థిక-అభివృద్ధిని సింహావలోకనం చేస్తారు. అనంతరం ఇటీవలి కాలంలో జారీఅయిన ఆర్డినెన్సుల స్థానే శాసనాలపై చర్చజరిగాక, రాబోయే సంవత్సరం బడ్జెటు ప్రతిపాదన జరుగుతుంది.

శాసనసభలో చర్చలు ఎంత ఘాటుగావున్నా, పత్రికలువారు ప్రతిపక్షాలనుమాత్రం ప్రజాహితులుగా చిత్రించే అవకాశం ఉండదు ప్రభుత్వం ఏంచేస్తున్నదీ, ఏం చేయబోతున్నదీమాత్రం జనానికి తెలుస్తుంది. అందుచేత ప్రతిపక్షాలు తాము బలపడడానికి పాలకపక్షం పట్ల అసంతృప్తిని రెచ్చగొట్టే విమర్శల ప్రచారంచేసే అవకాశం ఉండదు. అయినా రాష్ట్రంలో విపత్తు ఉజ్జ్వలంచేసే కార్యక్రమాల ఏర్పాటుకు లోటు ఉండదు.

ఆంధ్రప్రదేశ్ వరకు ప్రతిపక్షం అనేదే లేదు. ఉన్న జనసంఘానికి జనంలో పలుకుబడిలేదు; ఉన్న ముక్క కూడా ఊడింది యిప్పుడు పేరుకు మాత్రం ఉన్నాయి సోషలిస్టుపార్టీ ద్వయాలు, ప్రజా పార్టీ ఇత్యాదులు. సంస్థాకాంగ్రెసు బలపడేది కాంగ్రెసులో ముసలంవస్తేనే; లేకపోతే దానిని తలచుకొనేవారే లేరు. అయినా సంస్థాకాంగ్రెసు అధిష్ఠానవర్గం పసుపులేటి కృష్ణమూర్తి అధ్యక్షుడుగా ఒక కాగితం బొమ్మ సంస్థను విశ్వామిత్ర సృష్టిచేసి ఉంచింది. పాలకపక్షంలో చీలికలు రాకపోతాయా, మనమూ ఉన్నామని చెప్పుకోవడానికి ఒకముహూర్తం దొరకకపోతుందా అని ఆశ.

మిగిలిన ప్రతిపక్షం మాజీ కాంగ్రెసువాదులముఠా - ఏపేర్లుపెట్టుకున్నా - లేక ఏపార్టీలోను ఇమడలేని కొందరువ్యక్తులు. ప్రభుత్వ ప్రగతిశీల కార్యకలాపాలతో సహకరించేస్తున్నా బలమైన ప్రతిపక్షం ఒక కమ్యూనిస్టుపార్టీయే మన రాష్ట్రం వరకు. ఈ పరిస్థితి కొనసాగకూడదనే వారి తపస్సు ఫలించేకాలం కనుచూపు మేర దూరంలో కనపడడంలేదు.

**మా హైదరాబాదు విలేఖరి**

కాని పాలకపక్షంలోగల బలహీనతల వల్లనే గతంలో రెండుసార్లు జరిగినట్లు ప్రమాదాలు సంభవించవచ్చు. కాని యీ సారి ప్రకంపనాలు పార్టీమాత్రమే పరిమితం కావచ్చును—మనకు వాటిప్రభావం తెలియకపోయినా భూకంపాలు ఎంత సుంశితమైనవయినా సిస్మోగ్రాఫ్‌యంత్రాలు మాత్రం కొలుస్తూనే వుంటాయి అదే విధంగా పాలకపక్షంలో - ప్రచండం, ప్రమాదజనకం కాకపోయినా - వినపడుతున్న అసమ్మతి ధ్వనులను కొలిచే యంత్రాలు లేకపోలేదు.

ప్రభుత్వం ఏంచేసినా మొత్తం మంత్రి మండలిది సమష్టి బాధ్యత అనేది ప్రజాస్వామిక సూత్రం. మంత్రులు తమతమ వేర్వేరు కార్యకలాపాలలో మిగతా వారి సహకారంకోసం యీ సూత్రాన్ని ఆశ్రయిస్తుంటారు. అదేవిధంగా ముఖ్యమంత్రి, ప్రధాని తమమంత్రుల నిర్ణయాలు మార్చడానికి, ఆయాశాఖలలో ఉత్తర్వులు జారీచేయడానికిహక్కు కలిగివుండడంకూడా ప్రజాస్వామిక సూత్రం. ఆశాపాశాబద్ధులయిన వ్యక్తులుగా మంత్రులకు ఇది చేదుమాత్ర అయినా ప్రభుత్వ కార్యకలాపాలు సాగిపోవాలనేవుంటాయి.

మరికొందరు మంత్రులకు ముఖ్యమంత్రి జోక్యంచేసుకోవడం సరికాదు; కొందరు మంత్రుల చర్యలు ఆయనకు సహ్యంకావు. సంసారపక్షంలో చీలిక ఎప్పుడూ, ఆస్కారంవుంటుంది. కానీ గుట్టు రచ్చ కెక్కి కెక్కినప్పుడు, ఒకరిచర్యలను

—కొరవ 7 వ పేజీలో

పిరమిడ్..పాణ్యం పిరమిడ్..పాణ్యం పిరమిడ్..పాణ్యం పిరమిడ్..పాణ్యం

పటిష్టతకు విశిష్టతకు శాశ్వతత్వానికి

## పిరమిడ్ (పాణ్యం) పోర్టు లాండ్ సిమెంటు

★ త్వరితంగా అతిబలిష్టతతోపాటు అత్యధిక శాశ్వత దృఢత్వం

★ శీఘ్రకాలంలో చట్రముల (షట్టరింగ్స్) విడుదల

★ పగుళ్లురాని సాటిలేని నాణ్యత

50 కె. జి. ల బస్తా రూ. 18-94 పైసలు మాత్రమే.




పొదుపుకు పిరమిడ్ పెట్టింది పేరు

ఆథరైజ్డు డీలర్సు:

## అజంతా ఏజెన్సీస్

సంతపేట :: నెల్లూరు.

పిరమిడ్..పాణ్యం పిరమిడ్..పాణ్యం పిరమిడ్..పాణ్యం పిరమిడ్..పాణ్యం

# విధినిర్వహణలో సమర్థత నిజాయితీలకు తగినట్లు పెన్షన్

సదర్, ఫౌజుదారీ అదాలత్ కోర్టువారు పూర్వోదాహృతమైన విజ్ఞాపనను దయతో పరిగణించి గవర్నమెంటువారికి ఈక్రింది లేఖను పంపించారు.

నెం. 61 గవర్నమెంటువారి న్యాయశాఖ ఏక్టింగ్ సెక్రెటరీగారికి:

అయ్యా,

సదర్, ఫౌజుదారీ అదాలత్ కోర్టు న్యాయాధీశుల ఆదేశంమేరకు యీ లేఖను మీకు పంపుకొంటున్నాను. కౌన్సిలులో రైటానరబుల్ గవర్నరుగారి సమక్షంలో వారి దృష్టికి తీసుకొనిరాగోరి దీనిని పంపుతున్నాను. ఈ కోర్టులో ట్రాన్సులేటరైన వెన్నెలకంటి సుబ్బారావు ఉద్యోగవిరమణ పింఛను అభ్యర్థనకు సంబంధించిన రిజిస్టరును ఇందుతో జతపరచడం జరిగింది.

2. ఈ అభ్యర్థన విజ్ఞాపనంగా సమర్పించడం జరిగింది. 27 తేదీన దీని కాలాకు ప్రతికూడా జతపరుస్తున్నాము. దీనితో అర్జీదారుని కాలపరిమితి వివరాలు, ఉద్యోగ విరమణకు తప్పనిసరి అయిన ప్రోత్సాహకారణాలు, పేర్కొనడం జరిగింది.

3. ఈ విజ్ఞాపనపత్రాన్నిబట్టి దరఖాస్తుదారు 1801 ఏప్రెల్ నెలనుండి ప్రభుత్వోద్యోగంలో వుంటూ వస్తున్నాడనీ, అయితే 1808 నవంబర్‌నుండి 1810 డిసెంబర్ వరకూగల మధ్యకాలాన్నిమాత్రం మినహాయించాలని తెలుస్తున్నది. 1802 ఆగస్టు వరకూ దత్తమండలాలలోని మేజర్ జనరల్ డగల్డ్ కేంబెల్ సైనికదళాలవు పేమేస్టర్సు ఆఫీసులో ఇంగ్లీషు రైటరుగా పనిచేశాడనీ, ఆతరువాతకాలంనుండి 1806 అంతంవరకూ నెల్లూరుజిల్లా కలెక్టర్ క్రింద వివిధ ఉద్యోగస్థాయిలలో పనిచేశాడనీ, 1806 డిసెంబరునుండి 1808 నవంబరువరకూ ఉత్తర కన్నడ జిల్లా కోర్టులో ట్రాన్సులేటరు హెడ్‌రైటర్‌గానూ నియుక్తుడైనాడనీ, 1810 డిసెంబరునాటి నుండి 1812 సెప్టెంబరువరకు శ్రీరంగపట్నం జిల్లాకోర్టులో ఇదే ఉద్యోగంలో వున్నాడనీ తెలుస్తున్నది. 1812 సెప్టెంబరు నుండి 1815 మార్చివరకు నెల్లూరుజిల్లా కలెక్టరుక్రింద తహసిల్దారుగాను, ట్రాన్సులేటర్‌గాను పనిచేశాడు. 1815 ఏప్రిల్ నెలలో ఈ కోర్టువారి ట్రాన్సులేటర్‌గా ఇతడు నియుక్తుడైనాడు. దీన్నిబట్టి ప్రభుత్వంవారి ఉద్యోగంలో ఇతడు మొత్తం ఇరవైఆరు సంవత్సరాలు పనిచేసినట్లు విశదమవుతున్నది. ఇందులో నగకాలం

—కొరవ 10వ పేజీలో

**వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర**

— అనువాదం —

డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

# గ్రంథ సమీక్ష

## భారతీదేవి స్మృతులు

[ఆచార్య రంగా. ప్రచురణ: కిసాన్ పబ్లికేషన్స్, నిడుబ్రోలు. పేజీలు: 340. వెల: రు 16 లు.]

ఆచార్య రంగా దంపతులు అర్ధశతాబ్ది కాలం కలిసిమెలసి సాగించిన ఆదర్శజీవితయాత్ర, ఆ సుదీర్ఘ పయనంలో రైతు, కూలీ తదితర శ్రామిక ప్రజలకోసం వారు చేసిన త్యాగాలు, సేవలు, పడినబాధలు, భరించిన ఆశాభంగాలు, పొందిన అనుభవాల అక్షరరూపమే 'భారతీదేవిస్మృతులు'. భారతీదేవి ప్రథమవర్ధంతి అనంతరం మిత్రుల ప్రేరణతో ఈ స్మృతికుసుమాలను గుదిగుచ్చి సుమధుర గ్రంథంగా వెలయించారు ఆచార్య రంగా.

జీవిత భాగస్వాములనుగూర్చి చేసిన రచనలు తెలుగులో ఎక్కువలేవు. ఇదొక నూత్నమైన, ప్రత్యేకమైన సాహిత్య ప్రక్రియగా చెప్పవచ్చు. కందుకూరి వీరేశలింగంపంతులువంటి ఏ ఒకరిద్దరో తమ దాంపత్యాన్నిగురించి వ్రాశారు. గార్హస్థ్య జీవితానుభవసారం, సేవారంగానికి అంకితమైన జీవితాల వారివి. ఆ కోవకు చెందినవారే ఆచార్యరంగా, భారతీదేవి. వీరి దాంపత్య జీవితం పరమశుద్ధమూ, ఆదర్శనీయమూ, వందనీయమూ.

అనుకూల దాంపత్యం అందరికి లభించేదికాదు. కొందరికి లభించినా సార్థకత పొందరు. ఇల్లాళ్ళపోరుతో ఎందరో మహానుభావులు, మహానాయకుల సాంసారిక జీవితాలు నరకప్రాయమయ్యాయి. సర్వకాల సర్వావస్థల్లో తోడునీడగా సహకరించి, అనుసరించిన అర్ధాంగిని పొందడం రంగాజీ అదృష్టం. పరస్పర భక్తి గౌరవ భావాలతో పెనవేసుకొన్న జీవితాలు వీరివి. వీరిది అమరబంధం.

భారతీదేవిలో భారతీయగృహిణీధర్మం పుంజీభవించింది. స్వయంగా సేద్యవృత్తి చేపట్టి కర్షక మహిళలకు మార్గదర్శిని అయిందామె. రంగాగారి వేసవిపాఠశాలలో ప్రవేశించిన వేలాది ప్రజాసేవకులకు ఇరవై ఐదేళ్ళు అమ్మ అయి, కన్నతల్లులను మరిపించిన ప్రేమమూర్తి ఆమె. మందసా కిసాన్ బాధితులకోసం ఎండనక, వాననక పరిశ్రమించిన అన్నపూర్ణ భారతీదేవి. రైతాంగ విద్యాలయానికి మహాత్ముడు చేయదలచిన ఆర్థిక సహాయాన్ని సైతం వలదన్న అభిమానవతి భారతీదేవి. చేరువైన మంత్రి పదవిని తృణీకరించిన నిస్వార్థ సేవాపరాయణ భారతీదేవి.

ఆమె పావనీయస్మృతులలో ఓలలాడించే ఈ గ్రంథం ముఖ్యంగా మహిళాలోకానికి అవశ్య పఠనీయం. కాకతాళీయమైనా అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో ఈ పుస్తకం ప్రచురించబడడం సందర్భోచితంగావుంది. నేటి మహిళాలోకం వీరినుండి నేర్చుకోవలసింది ఎంతోవుంది- అనిపించచేస్తుందీ పుస్తకం. రైతాంగ సమస్యలపట్ల, గ్రామీణ జీవితాలపట్ల భారతీదేవికిఉన్న సదవగాహన చాలా కొద్దిమంది నాయకుల్లోనే చూస్తాము. సహధర్మచారిణిగా, ఒక ఆశయానికి అంకితమైన వ్యక్తితో జీవితం పంచుకొనే ఇల్లాలుగా ఆమె సాగించిన జీవితానికి ఈ గ్రంథం నిలువుటద్దం.

ఆడంబరాలను ఆమెనిరసించింది; దుబారాలను దరిచేరనివ్వలేదు; వినోదం కోసం, ప్రదర్శనకోసం నగలు ధరించడాన్ని ఆమె సహించలేదు. స్త్రీకి శాసనరీత్యా సమాన ఆస్తిహక్కు వుండాలని ఆమె భావించింది. స్త్రీలనుండి నాయకత్వం రావాలని ఆమె ప్రయత్నం. స్త్రీలకు ప్రత్యేకశిక్షణా శిబిరాలను నిర్వహించి, ఎందరో మహిళా ప్రచారకులను రూపొందించింది. పట్టణవాసులైన నవనాగరిక విద్యావంతులకే మహిళా ఉద్యమం పరిమితం కాకూడదని; రైతు కూలి యువతులు, నిర్భాగ్యస్త్రీల బాగుకోసం ఉద్యమం రావాలని ఆమె ప్రబోధించింది. ప్రబోధమే కాకుండా, ఆ ఆశయ సాధనకు జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేసింది.

కాశ్మీరంనుండి కన్యాకుమారి దాకా రంగా దంపతులు జరిపిన పర్యటనలు, దర్శనీయ స్థలాలలో వారు పొందిన అనుభూతులు ఈ గ్రంథంలో కమనీయ కవితాశైలిలో పాఠకులను అలరిస్తాయి. 1923 నుండి 72 దాకా జరిగిన రాజకీయ సామాజిక పరిణామాల పరిశీలనకూడా

—కొరవ 10వ పేజీలో

ప్రగతి పథంలో మన దేశం

**ఇంకా ఎక్కువ ఆహారం ఇంకా ఎక్కువ మందికి**

ఈ సంవత్సరం ఇదివరకు ఎన్నడూ లేనంత ఎక్కువగా అంటే 114 మి. టన్నుల వరకు ఆహారోత్పత్తి జరుగుతుందని అంచనా.

దేశంలో ప్రభుత్వ పంపిణీ పద్ధతి మెరుగుపడింది. ప్రపంచం మొత్తంలో ఈ పద్ధతి అత్యుత్తమమైనదిగా పరిగణిస్తారు

దృఢ సంకల్పంతో కష్టించి పనిచేస్తే నిలబడ గలుగుతాం



davp 75/456

# ఏమీ తెలియనట్లేవుండి అక్కినేని సాధించిన ఘనవిజయం హైదరాబాదులో 'అన్నపూర్ణ'

1961 లో-

మదరాసు నుంచి శాశ్వతంగా హైదరాబాదుకు తన మకాం మార్చుకొన్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు సినిమా రాజధానిగా హైదరాబాదుకు యింతటి భవిష్యత్తు వుంటుందని యిదమిత్థంగా తెలియకపోవటంవల్లనే – ఆ రోజున ఆ విషయం గురించి అట్టే ప్రస్తావించక, తన మకాం మార్పుకు యింకేవో కారణాలు చెప్పేవారాయన! కాని, ఆయన లక్ష్యం మాత్రం తెలుగు రాజధానికి తెలుగుసినిమా లోకాన్ని తరలించాలన్నదే.

1963 లో-

రాష్ట్రప్రభుత్వంతో ఆయనసన్నిహితత్వం పాటిస్తూ, తెలుగు రాజధానిలో తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధిచెందాలని ఒక బృహత్పథకం తయారుచేసి, అప్పటిముఖ్యమంత్రికి దానిని అందజేశారు-ఆ మర్నాడే ఒక పత్రికాగోష్ఠిని ఏర్పరిచి హైదరాబాదు లోని పాత్రికేయులందరికీ తన బృహత్పథకాన్ని వివరించి, ఒక 'ఉద్యమం' లేవదీసినా, తన లక్ష్యానికి యింతటి దీక్ష వహించవలసి వుంటుందని అప్పట్లో ఆయనకేతెలియదు! ఆయనకు ఈనాడు లభించిన ఫలితాలకు మూలకారణం ఆయనలోవున్న దీక్షే!

ఆ తరువాత-

రాష్ట్ర వాతావరణంలో రెండుసార్లు రెండు రకాల రాజకీయ సంచలనాలు కలిగినా, యీ సంచలనాల తరవాతకూడా తెలుగు రాజధానిలో తెలుగుసినిమా పరిశ్రమకు యింతటి చక్కని భవిష్యత్తు వుంటుందని ఆయనకు ఆనాడు తెలియదు! అయినా ఆయనే ఒక సంచలనం. సినీరంగంలో ఆయనచేసే కృషి ఒక వుద్యమం.

### చిత్రజగత్

మధ్యమధ్యలో-

ఉన్న యాభైవేల సబ్సిడీకి ఒకసారి ముప్పైవేలైనా, రాష్ట్రేతరిగి నేతిలో పడ్డట్టు, యాభైవేల సబ్సిడీ లక్షకు మారటం జరిగినా-యీ మార్పువలన యింతత్వరలో యింతటి సత్ఫలితాలు వస్తున్నాయని, యీ పరిణామాలతో తనకు యింతకాలంగా వున్న 'క్వాలిఫికేషన్స్'తో సరికొత్తగా 'స్టూడియో యజమాని' అనే డిగ్రీ వస్తుందని ఆయనకు తెలియదు. నటానికి నిజజీవితంలో డిగ్రీలంటూ లేని ఆ సవ్యసాచికి యీ రోజున లభించే యీ కొత్తడిగ్రీ ఒక 'డాక్టరేటు' వంటిది.

దొరబాబు-

పూర్తిచేస్తూ, కొత్తచిత్రాల జోలికి వెళ్ళక, కొత్తచిత్రాల తాలూకు నిర్మాతలవల్ల వుదాసీనంగా నవ్విన నాగేశ్వరరావుగారికి 'దొరబాబు' తన చివరిచిత్రం అవుతుందేమోనన్న భయం వున్నా, ఆ విషయం గురించే బాహాటంగా ఏమీ పలక్కపోవటం ఆయన రాజకీయ జ్ఞతకు నిదర్శనం–అప్పటికి తెలియదు అన్నపూర్ణా స్టూడియో విలసిల్లుతుందని.

క్షేత్రయ్యగా

రూపధారణ చెయ్యటం బెంగుళూరులో జరగవలసివచ్చినమాట నిజమే అయినా, ఆ తదుపరి చిత్రానికి తెలుగు రాజధానిలో తన స్వంతదైన స్టూడియోలోనే రూపధారణ చేసికొంటున్నానని-ఆయనకు ఆనాడే తెలియదు.

ఏదైనా తెలిసి, తెలియకనే-ఏమీ తెలియనట్లుండే అక్కినేని నాగేశ్వరరావు ఇంతటి ఘనవిజయాలు సాధించగలుగుతున్నారంటే-యీవిజయాలన్నిటిదాటున ఆయనక్కూడా తెలియని మహత్తరశక్తి మరేదో లేకపోతుందా?

— —

# 1976- ఒక ప్రివ్యూ

గతలిన సంవత్సరం పాతబడి, గడుస్తున్న సంవత్సరం పైపైనబడుతూవుంటే, గతదినవాటికి సంబంధించిన సింహావలోకనంతోపాటు, జరగవలసిన రోజు గురించి ఆశావహమైన పూహాగానం ఆశావాదులకు పరిపాటే.

తెలుగు సినిమా సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న అపజయాలు గమనిస్తే, 1976 లో తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన అన్ని రంగాలలో భారీ ఎత్తున మార్పులు వస్తున్నాయని అర్థం అవుతుంది.

ముఖ్యంగా, 'ప్రొడ్యూసర్స్ కౌన్సిల్' అనే సంస్థ ఒకటి తెలుగు నిర్మాతలకు ప్రత్యేకంగా ఏర్పడటంతో, ఇన్ని దశాబ్దాలుగాలేని క్రమశిక్షణ తెలుగు సినిమా రంగంలో మొట్టమొదటిసారిగా ఏర్పడటంతో, యీ 'కౌన్సిల్' 1976 లో యింకా చక్కని విజయాలను సాధించగలదని ఒక అంచనా. తెలుగుభాషలో తొలిసారిగా నటీనటులకు, నిర్మాతలకు మధ్య సామరస్య భావం ఏర్పడటానికి, యీ రెండు వర్గాలమధ్యవున్న అపోహలు, అపార్థాలు క్రమక్రమంగా తొలగటానికి తగిన వాతావరణాన్ని కల్పించిన ఘనత ఈ కౌన్సిల్ కే చెందుతుంది. ఈ కౌన్సిల్ వ్యవహార ప్రాకారం కొత్తసంవత్సరంలో యింకా యితోధికంగా నిర్మాతల సమస్యలు పరిష్కారం అవుతాయి; నటీనటులకు, నిర్మాతలకు మధ్యవున్న సత్సంబంధాలు నలుగురూ ఆశిస్తారు...'కౌన్సిల్' పేరు చెప్పగానే యీమధ్య అధ్యక్షుడు డి. వి. యస్ రాజుగారిపేరు స్మరణకు వస్తుంది. ఏ పరిశ్రమలోనైనా రకరకాల వ్యక్తులుంటారు – మంచీ, చెడూ కలయిక

### •• 'జెమిని' ••

వుంటుంది. కాని శ్రీ రాజా మాత్రం ఆనాటి శత్రువు తెలుగు సినిమా పరిశ్రమలో చిన్న, పెద్ద-అన్నిరకాలవారిచే ఏకగ్రీవంగా గౌరవించబడే శ్రీ రాజా అధ్యక్షుడుగా ఈ 'నిర్మాతల మండలి' అనతికాలంలో అత్యధిక విజయాలు సాధించిన వాస్తవదృష్ట్యా, ఆధ్యాత్మిక భవిష్యత్తులోకూడా ఈ 'మండలి' వారు శ్రీ రాజా నేతృత్వంలో చరిత్రాత్మకమైన నిర్ణయాల ద్వారా, పరిశ్రమలో చిరస్థాయిగా నిలిచే ప్రయోజనాత్మకమైన మార్పులు తీసుకవస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది 'ఫిలిం కౌన్సిల్' ఆవిర్భావాన్ని నటీనటులతోబాటు, వారికున్న 'కళాకారుల సంఘం'కూడా సహృదయంతో అర్థం చేసికొని, రెండు సంఘాల


—తరువాయి 10 వ పేజీలో


# పైలట్ డీజల్ ఆయిలు ఇంజన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడినది.
మిడిల్ ఈస్ట్ దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతున్నది. మనదేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూరుస్తున్నది.

వీటన్నిటికి కారణం:

పైలట్ ఇంజను యొక్క పనితనం



శ్రమలేని,
నమ్మకమైన,
సుతిమెత్తని నడత.

6 HP 650 RPM
8 HP 850 RPM
10 HP 950 RPM

తయారుచేయువారు:—
మవాని ఇంజనీరింగు వర్క్సు
10, భక్తినగర్ స్టేషన్ ప్లాట్స్
రాజకోట్ (గుజరాత్) - 360002
గ్రామ్సు: పైలట్ ఫోన్: 25262 28533

డిస్ట్రిబ్యూటర్సు:-
M/s రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్,
సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు-1.
ఫోన్: 1594.



# లేమిలేని సమాజం

1951 లో ......

ఒకనాడు మన తెలుగుగడ్డమీద ఒక ఆధునిక ఋషీశ్వరుడు కాలూనాడు. ఆయనే భూదానోద్యమ తపస్వి వినోబాజీ

పోచంపల్లిలో హరిజనకుటుంబాలవారు పులకాంకితదేహులైనారు. అది చరిత్రాత్మక సంఘటనే. కాని భూమిసమస్య ఆమాత్రంతో తీరదు.

1973 సంవత్సరపు భూ క మ తా ల గరిష్ఠపరిమితి చట్టం యిప్పుడు మనరాష్ట్రంలో అమలుజరుగుతున్నది. భూస్వాముల నుండి తీసుకున్న మిగులు భూమిని భూమిలేని నిరుపేదలకు, హరిజనులకు, గిరిజనులకు పంచుతారు.

ఇవ్వాళ లేనివాడు రేపు వున్నవాడవుతాడు. పాతికేండ్లనాడు ప్రారంభమైన యీ ఉద్యమం ఫలించబోతున్నది.

సామ్యవాద సమాజమార్గంలో యిదొక పెద్ద మజిలీ.

సమాచార పౌరసంబంధశాఖ, హైదరాబాదు.

4/75-76. DIP Letter No. 1368/Advt./C 3/75



కీ॥ శే॥ మాంగుంట వెంకటసుబ్బారెడ్డి
మరణం : 30—1—1973

# సంస్మరణ

మా మార్గదర్శి, అభివృద్ధి కారకులు, పవిత్రమూర్తి, పూజ్యులు

మాంగుంట వెంకటసుబ్బారెడ్డిగారి

## మూడవ వర్థంతి సందర్భంలో


### శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

ఇట్లు,

కోడూరు సుబ్బరామిరెడ్డి (అల్లుడు). కోడూరు రాజేశ్వరమ్మ (కుమార్తె)
మాంగుంట లక్ష్మికాంతమ్మ (భార్య)

మాంగుంట సుబ్బరామిరెడ్డి, మాంగుంట రంగారెడ్డి, మాంగుంట బాలకృష్ణారెడ్డి (సోదరులు)

మెసర్సు రోల్యాండ్ మినరల్స్ ఎక్స్‌పోర్ట్సు, గూడూరు. మెసర్సు శ్రీరాం మైకా ఎక్స్‌పోర్ట్సు, గూడూరు. మెసర్సు బాలాజీ ఇండస్ట్రీస్, గూడూరు, మెసర్సు ఆంధ్రా రైతు డిపో, గూడూరు. మెసర్సు సువేదయా స్టోర్సు, గూడూరు, మెసర్సు క్వాలిటీ వైన్స్, గూడూరు, మెసర్సు వెంకట్రామా ట్రేడర్స్, గూడూరు, మెసర్సు వెంకట్రామా కన్‌స్ట్రక్షన్స్, గూడూరు, శ్రీ శశిరేఖా మైకా సప్లయిస్, గూడూరు,
మెసర్సు శ్రీకాంత్ కన్‌స్ట్రక్షన్స్, బెంగుళూరు


5/6 H. P. ISI 7/8 H. P.

తయారుచేయువారు:
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజకోట్
సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
బాట్లిబాయ్ & కంపెని, ప్రై. లి.
మద్రాసు-600001.

BATLIBOI

భారతదేశంలో నేకాక విదేశాలలో కూడా అత్యధిక రైతులు అభిమానించే
బాట్లిబాయ్ అండ్ కంపెనీవారి

# ఫీల్డు మార్షల్

ఆయిలు - ఇంజన్లు

అధికమన్నికకు పేరెన్నికగన్న వి. మాటిమాటికీ రీప్లేస్‌మెంట్ అవసరములేనిది "ఫీల్డు మార్షల్" ఆయిల్ ఇంజన.

బాట్లిబాయ్ కంపెనీవారి మోటారు పంపుసెట్లు, ఇతర రకములకు

నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్స్ :

## జనతా ఇంజనీరింగ్ కంపెనీ

15/201 బృందావనం - నెల్లూరు-524001.

ఫోన్ : 877.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot, Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)